అందరికీ ఆరోగ్య సురక్ష

కంచికచర్ల : మూరుమూల గ్రామాల్లో నివసించే పేద ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. కంచికచర్ల గ్రామ సచివాలయం-2 పరిధిలోని మోడల్‌కాలనీలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా ఇస్తున్నారన్నారు. పేదల సంపూర్ణ ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష దోహదపడుతుందని వివరించారు. ఈ శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. రోగులకు మెడికల్ కిట్లు, మహిళలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.కార్యక్రమంలో సర్పంచి వేల్పుల సునీత, జడ్పీటీసీ సభ్యుడు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, వైఎస్ ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ మార్త రజిని, డీఎల్‌పీవో పీ శ్రీనివాసరావు, ఎంపీడీవో కే బాలశంకరరావు, ఎంఈవో బి.బాలాజీ, సీడీపీవో వి.భాగ్యరేణుక, పీహెచ్‌సీ వైద్యులు కె.మధురిమ, జెస్సీ లివింగ్ ఫెయిత్, నాయకులు వేల్పుల రమేష్, పరిటాల రాము, మార్త శ్రీనివాసరావు, గ్రామ సచివాయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ముచ్చింతాలలో..

పెనుగంచిప్రోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదప్రజల పాలిట వరమని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి కొనియాడారు. మండలంలోని ముచ్చింతాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా నాగమణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సీడీపీవో లక్ష్మీభార్గవి మాట్లాడుతూ పౌష్టికాహారంతో కలిగే లాభాలను వివరించారు. అనంతరం రోగులకు మెడికల్ కిట్లు అందజేశారు. సర్పంచ్ జక్కులూరి రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బేరోతుల నాగమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, గ్రామాధ్యక్షుడు నూకవరపు శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, మండల పరిషత్ కార్యాలయ ఏవో సిద్దారెడ్డి, గ్రామ నాయకుడు గోనెల శివ, వైద్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో...

కంభంపాడు(వత్సవాయి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారని ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసుపోగు దేవమణి పేర్కొన్నారు. మండలంలోని కంభంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోగులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ బేతపూడి మంగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కళ్యాణి, సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి వె వెంకటనారాయణ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

అన్నవరం(జగ్గయ్యపేట): ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. అన్నవరంలోని మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తోందన్నారు. శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్యులు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈవోపీఆర్డీ సాంబశివరావు, వైద్యులు అనిల్‌కుమార్, స్రవంతి, కీర్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కళావతి, కార్యదర్శి శివాజీ, గ్రామ సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో...

దొడ్డదేవరపాడు(వీరులపాడు): ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు తెలిపారు. మండలంలోని దొడ్డదేవరపాడులో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వైద్య విద్యరంగాలకు పెద్ద పీట వేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలకు సాధ్యంకాని రీతిలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేశారని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఇంటి ముంగిటకే వైద్య సేవలు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, వైద్యాధికారి దీపిక, సర్పంచ్ చెండ్యాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు, నాయకులు, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అపర సంజీవని..ఆరోగ్యశ్రీ

నందిగామ టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం నిరుపేదల పాలిట సంజీవనిగా మారి లక్షలాది మంది ప్రాణాలను నిలబెడుతోందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని రాఘవాపురంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేయడంతోపాటు అన్ని విభాగాల వైద్యులను నియమించి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని నిరుపేదలకు మరింత చేరువ చేశారని గుర్తు చేశారు. ఏకకాలంలో వేలాది 108, 104 వాహనాలను ప్రారంభించి యావత్ దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా చేశారని తెలిపారు. ప్రతి గ్రామంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి వైద్యారోగ్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని వివరించారు. గ్రామస్తులకు వైద్యాధికారులు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ పెసరమల్లి సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, మంచాల చంద్రశేఖర్, స్టాలిన్, పలువురు నాయకులు, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో..

చందర్లపాడు మండలం ముప్పాళ్లలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వైద్యశిబిరాల్లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, నాయకులు నల్లాని అయ్యన్న, బండారుపల్లి కపిల్, నల్లాని సాయి, నాయకులు, వైద్యారోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కంచికచర్లలో మాట్లాడుతున్న నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు


అన్నవరంలో ప్రజలకు కంటి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యురాలు , హాజరైన అధికారులు


దొడ్డదేవరపాడులో స్టాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే


ముచ్చింతాలలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న నాగమణి, నాయకులు


రాఘవాపురంలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

క్లుప్తంగా

గణనాథుడికి ప్రత్యేక పూజలు



జగ్గయ్యపేట అర్బన్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలకు భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మిట్టగూడెం, చెరువుబజారులలోని మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథ విగ్రహాలను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ సందర్శించి పూజలు చేశారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి నిమజ్జన కార్యక్రమాలను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ తన్నీరు నాగమణి, సచివాలయం కన్వీనర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు తన్నీరు నాగేంద్ర, వేముల విజయ్ పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతిపత్రం అందజేత



పెనుగంచిప్రోలు: పాఠశాల విద్య-సమగ్రశిక్ష సొసైటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయడంతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలని కోరుతూ స్థానిక విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఎంఈవో రవీంద్రకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో తాము సుమారుగా 10 నుంచి 18ఏళ్లుగా పనిచేస్తున్నామన్నారు. వేతనాలు పెంచాలని కోరారు. ఉద్యోగభద్రత కల్పించి, న్యాయం చేయాలని వారు కోరారు.

డ్రెయిన్ పనుల పరిశీలన



అన్నవరం(జగ్గయ్యపేట): గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీడీవో రమేష్‌బాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రెండు నెలల కిందట ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో డ్రైనేజీ లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులను స్థానికులు ఎమ్మెల్యే ఉదయభాను దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి రూ.20లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ నిధులతో డ్రెయినేజీ పనులు చేపట్టామని తెలిపారు. ఎంపీడీవో వెంట కార్యదర్శులు శివాజీ, సైదులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరభద్రం ఉన్నారు.

ఎరువుల దుకాణంలో చోరీ

రూ.3లక్షలఎరువులు, పురుగుమందులు అపహరణ



తోటచర్ల(పెనుగంచిప్రోలు): మండలంలోని తోటచర్ల గ్రామంలోని ఎరువుల దుకాణంలో చోరీ జరిగిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామంలోని రేణుక ఫెర్టిలైజర్స్ దుకాణం నిర్వహిస్తున్న యరగొర్ల తిరేష్ ఎప్పటిలానే శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లాడు. తిరిగి శనివారం ఉదయం దుకాణం తెరవడానికి వెళ్లగా తాళాలు పగులకొట్టి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. దుకాణంలో సుమారు రూ. 3లక్షల విలువైన పురుగు మందులు, ఎరువులు చోరీకి గురయ్యాయని బాధితుడు తిరేష్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ సీహెచ్ కె.దుర్గాప్రసాద్ పరిశీలించారు. క్లూస్ టీమ్, వేలిముద్ర నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

రెడ్డిగూడెం: మండల పరిధిలోని కొత్తరెడ్డిగూడెం సమీపంలో శనివారం ఉదయం మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని ఎస్సై శ్రీను పట్టుకున్నారు. లారీని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సరుకు మైలవరం నుంచి విస్సన్నపేట వైపు తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్‌తోపాటు సరుకు తరలిస్తున్న విస్సన్నపేటకు పెద్దిరెడ్డి రామచంద్రరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్.కిషోర్ పీడీఎస్ బియ్యంగా ధ్రువీకరించినట్లు పేర్కొన్నారు.

రేపు హుండీ లెక్కింపు

నందిగామ: మండలంలోని అంబారుపేటలో గల సత్యమ్మ అమ్మవారి ఆలయ హుండీని ఈనెల తొమ్మిదో తేదీన లెక్కించనున్నట్లు ఆలయ ఈవో పి.సీతారామయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగే ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి గల భక్తులు సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయం వద్ద చేరుకోవాలని ఆయన సూచించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

నందిగామ: పట్టణ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. పట్టణ పరిధిలోని పలువార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, దోమల నివారణ చర్యలను శనివారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమల సీజన్ కావడంతో వాటి నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

విద్యుత్ లైన్లకు మరమ్మతులు



నందిగామ: ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్‌శాఖ అధికారులు నందిగామ పట్టణంలోని మెయిన్‌బజార్, గాంధీ సెంటర్, టాకీస్ రోడ్డు ప్రాంతాల్లోని విద్యుత్ లైన్లకు శనివారం మరమ్మతు పనులు చేపట్టారు. ఉదయం 9గంటలకు ప్రారంభమైన మరమ్మతు పనులు రాత్రి 7.30గంటల వరకు కొనసాగాయి. అయితే మధ్యాహ్నం ఒంటిగంటకే మరమ్మతు పనులు పూర్తవుతాయని అధికారులు ప్రకటించినప్పటికీ రాత్రి వరకు పనులు కొనసాగాయి.

సుమారు పదిగంటలపాటు సాగిన విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్‌లైన్ల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

న్యూకాన్ బ్లాక్ కంపెనీ కార్మికుల ఆందోళన

పరిటాల(కంచికచర్ల): తమకు మూడునెలలుగా వేతనాలు చెల్లించడం లేదంటూ పరిటాలలోని న్యూకాన్ బ్లాక్(తేలికపాటి ఇటుకల తయారీ) కంపెనీ కార్మికులు శనివారం ఫ్యాక్టరీ ఎదుట ఆందోళనకు దిగారు. కార్మికులు మాట్లాడుతూ కంపెనీలో సుమారు 80మందికి పైగా కార్మికులుగా పనిచేస్తున్నామని, మూడునెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబపోషణ కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పనిచేసే సమయంలో కార్మికులకు యాజమాన్యం కనీసం సేఫ్టీ పరికరాలు ఇవ్వడం లేదని, ప్రమాదం జరిగితే యాజమాన్యం పట్టించుకోవడంలేదని కార్మికులు వాపోయారు. ఆరునెలల కిందట ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సమయంలో పరిటాలకు చెందిన కార్మికుడు రామకృష్ణ ప్రమాదవశాత్తు మృతిచెందితే బాధిత కుటుంబానికి బీమాతో కలిపి మొత్తం రూ.30లక్షల వరకు అందజేస్తామని హామీ ఇచ్చిన కంపెనీ యాజమాన్యం కేవలం రూ.4లక్షలు మాత్రమే ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కర్మాగారంలో పనిచేస్తున్న సమయంలో ఓ కార్మికుడికి చెయ్యికి దెబ్బ తగిలితే కనీసం యాజమాన్యం పట్టించుకోలేదని ఆరోపించారు. తమకు వెంటనే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న నందిగామ రూరల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్, ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని కార్మికులతో మాట్లాడారు. కర్మాగారం యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు.


కార్మికులతో చర్చిస్తున్న సీఐ నాగేంద్రకుమార్

ఆహార నియమాలు పాటిస్తే మధుమేహం దూరం

మైలవరం: సరైన డైట్ పాటిస్తే మధుమేహం పూర్తిగా నయమవుతుందని వీజేఆర్ డయాబెటిక్స్ స్పెషాలిటీస్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ కే వేణుగోపాలరెడ్డి తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వీజేఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మధుమేహంపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. డాక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మధుమేహం చాపకింద నీరులా సోకే వ్యాధి అన్నారు. ఈ రోజుల్లో తక్కువ వయస్సు ఉన్న వారిని సైతం ఈ వ్యాధి వేధిస్తోందన్నారు. మధుమేహాన్ని వ్యాధిగా భావించవద్దని, ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే అన్నారు. సరైన ఆహార నియమాలు పాటించి ఎక్కువ కాలం జీవిస్తున్న వాళ్లు ప్రపంచంలో చాలా మంది ఉన్నారని తెలిపారు. మధుమేహం గుర్తించడం ఎలా, లక్షణాలు ఏమిటి, ఇది రాకుండా ఏమీ చేయాలి తదితర అంశాలను వివరించారు. ఇది రాకుండా చూసుకోవాలని, వచ్చిందంటే అదుపు చేయడం కష్టం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి. శివహరిప్రసాద్, ఇన్‌చార్జి ఎస్.ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామాగా గ్రామాలు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి చిరునామాలుగా మారాయని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం కోనాయపాలెంలో శనివారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గతంలో కనీస వసతులు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గ్రామాలను అభివృద్ధి చేయడతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారని వివరించారు. ఇప్పటికే గ్రామాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించడంతోపాటు అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, బుగ్గినేని సురేష్, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

మురుగునీరు తొలగింపునకు చర్యలు


పారిశుద్ధ్య చర్యలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలతో చర్చిస్తున్న కమిషనర్ నాగమల్లేశ్వరరావు


ఏడోవార్డులో ఖాళీస్థలం వద్ద మురుగునీటిని తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని ఖాళీస్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగు తొలగింపునకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. 'మురుగు కూపాలుగా ఖాళీస్థలాలు' శీర్షికన ఈనెల ఆరో తేదీన 'సాక్షి' దినపత్రికలో ప్రచురించిన కథనానికి మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగమల్లేశ్వరరావు స్పందించి శనివారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. తన కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ కార్యదర్శులు, మేస్త్రీలు, ఇతర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖాళీ స్థలాల్లో కంప చెట్లు, పిచ్చిమొక్కలు, మురుగునీటి తొలగింపునకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఏడో వార్డులోని గౌతమి స్కూల్ వద్ద మురుగునీటితో చెరువును తలపిస్తున్న ఖాళీ స్థలాన్ని శుభ్రం చేసేందుకు జేసీబీని ఏర్పాటు చేసి పనులు చేపట్టారు. పట్టణంలో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రేయింగ్, మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్థలాల యజమానులు వారి స్థలాల్లో మురుగు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని కోరారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. చెత్తాచెదారం పేరుకుపోతే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా హెల్త్ సెక్రటరీలు, ఆశావర్కర్లు, శానిటేషన్ సెక్రటరీలు పట్టణంలో ఇంటింటికి వెళ్లి ఖాళీస్థలాల్లో నీరు నిల్వకాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు.

బాల్యవివాహాలను అరికట్టే బాధ్యతలు ఎమ్మెస్కేలకు

తిరువూరు: ఇకపై బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థాయిలో మహిళా సంరక్షణ కార్యదర్శుల (ఎమ్మెస్కే)కు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి తెలిపారు. తిరువూరు షాదీఖానాలో డివిజన్ స్థాయిలో ఎమ్మెస్కేలకు బాల్య వివాహ నిరోధక చట్టంలో మార్పులపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. జీఓ 31 ప్రకారం ఎమ్మెస్కేలకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు క్రమం తప్పకుండా నెరవేర్చాలని, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆ వివాహం నిలుపుదల చేయించాలని ఆదిలక్ష్మి సూ చించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బడేమి యా ఎమ్మెస్కేలకు ప్రభుత్వం కల్పించిన అధికారాలను వివరించారు. ఐసీడీఎస్, పోలీస్, రెవె న్యూ, విద్యాశాఖలతో సమన్వయం చేసుకుంటూ మహిళా సంరక్షణ కార్యదర్శులు బాల్యవివాహా లను నిరోధించాలని సూచించారు. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సత్యవతి అధ్యక్షతన జరిగిన సదస్సులో బచ్‌పన్ బచావో రాష్ట్ర కో-ఆర్డినేటర్ తిరుపతిరావు, బాలల హక్కుల ఫోరం సభ్యు డు ఫ్రాన్సిస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

అమర గాయకులకు స్వర నీరాజనం

విజయవాడ కల్చరల్: తెలుగు కళావాహిని, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, శ్రీ కళాభారతి జీఆర్‌కే పోలవరపు సాహితీ సమితి ఆధ్వర్యంలో నెల వారీ కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన అమర గాయకులకు స్వర నీరాజనం కార్యక్రమం ఆకట్టుకుంది. గాయకుడు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో కె.దుర్గానాగమణి, మల్లాది స్వాతి, మాధవి, వడ్డాది కామేశ్వరి, షబానా, విజయశ్రీ గుప్తా, శ్యాం ప్రసాద్, సయ్యద్ ఆలీ, వెంకట్, సాంబశివరావు, ఘంటసాల, బాల సుబ్రహ్మణ్యం, భానుమతి పలు గీతాలు ఆలపించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చిట్టిబాబు నిర్వహించారు.